



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 9 అక్టోబర్ 2025 - పేజీలు 8





# కారంపూడిలో రేషన్ బియ్యం... పట్టివేత..!!





- తక్కువగా ఉన్న బియ్యం వాహనాలను అధికారులకు అప్పగించడం .. కంటైనర్లను పక్కదారి మళ్లించడం
- రెచ్చిపోతున్న బియ్యం మాఫియా
- పట్టించుకోని అధికారులు

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కారంపూడిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళ వారం రాత్రి పట్టుకున్నట్లుగా ఎస్ఐ వాసు తెలిపారు. 90 బ్యాగ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపిన ఆయన అవి ఒక్కొక్కటి 40 కేజీలు ఉంటాయని

మిగతా 3వ పేజీలో



# అమరావతి రాజధాని ప్రస్తావన

- టిడిపి హయాంలో అమరావతి రాజధాని
- అమరావతి అభివృద్ధిలో సంస్థలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైంది. అప్పటివరకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ తెలంగాణకు వెళ్లిపోయింది. విభజన సమయంలో హైదరాబాద్ పదేళ్ల పాటూ తెలుగు రాష్ట్రాలకు రాజధానిగా ఉంటుందని ఒప్పందం కుదిరింది. 2014 ఎన్నికల తర్వాత కొంతకాలం హైదరాబాద్ వేదికగా ఆంధ్రప్రదేశ్ పాలన, అసెంబ్లీ కొనసాగింది. అయితే కొంతకాలానికి నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. గుంటూరు - విజయవాడ పరిధిలోని కొన్ని ప్రాంతాలతో కలిపి రాజధాని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దానికి అమరావతిగా నామకరణం చేశారు. ఆ తర్వాత హైదరాబాద్ నుంచి అమరావతికి మకాం మార్చింది అప్పటి ప్రభుత్వం. 2017 మార్చి 2న శాసనసభ ప్రారంభంతో అమరావతి వేదికగా ఆంధ్రప్రదేశ్ పరిపాలన మొదలైంది.

**టీడీపీ హయాంలో రాజధానిగా అమరావతి**

చంద్రబాబు హయాంలో కొత్త రాజధాని అమరావతికి భూసేకరణ చేపట్టారు. ప్రధానంగా అభివృద్ధిపరచిన నగరంలో ప్లాట్లు ఇచ్చేటట్లు జరిగింది. భూసేకరణ ప్రారంభమైన కేవలం రెండు నెలల్లోనే అమరావతి ప్రాంత రైతుల నుంచి 30 వేల ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. ఆ తర్వాత అమరావతి పనుల్ని ప్రభుత్వం వేగవంతం చేసింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఉద్దండరాయునిపాలెంలో రాజధాని అమరావతి నగర నిర్మాణానికి 2015 అక్టోబరు 22న విజయదశమి రోజు శంకుస్థాపన జరిగింది. 2015 జూన్ నాటికి అమరావతి నుంచి పరిపాలన సాగించాలని భావించినా పనుల్లో జాప్యం జరిగింది. అక్టోబరు నాటికి ఆ కల సాధ్యమైంది. శంకుస్థాపన సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మట్టి, జలాలను అమరావతికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ పరిపాలనా భవన సముదాయానికి 2016 అక్టోబరు 28న అప్పటి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి వెంకయ్య నాయుడు

మిగతా 3వ పేజీలో

# హడావుడి, అలజడి సృష్టించడానికే జగన్ కుట్ర



## జగన్ విశాఖ పర్యటన పూర్తిగా స్వార్థ రాజకీయం కోసమే

## వైసీపీ విమర్శలపై చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ధ్వజం

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విశాఖపట్నంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఒకేఒక్క ఉద్దేశంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి అక్కడికి పర్యటనను ప్లాన్ చేశారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రజల సమస్యల కంటే రాజకీయ హడావుడి సృష్టించడమే ఈ పర్యటన అసలు ఉద్దేశమని ఆయన విమర్శించారు. బుధవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో వైద్య కళాశాలలపై జగన్, వైకాపా విమర్శలు, రాద్ధాంతంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానం, ప్రైవేటీకరణ మధ్య తేడా కూడా తెలియక అబద్ధప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. వైద్య విద్యలో నాణ్యత పెంచి, మరింత సౌకర్యాలను ప్రజలకు అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకొస్తున్న పీపీపీ విధానాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు. పీపీపీ విధానంలో ఏర్పాటు కానున్న కళాశాలల్లో సీట్లు, ఫీజులు పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయని, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ అంశమూ ఉండదన్నారు. అయినప్పటికీ జగన్ రెడ్డి ఈ నిజాలు తెలిసీ కావాలనే వైద్య కళాశాలలపై అబద్ధప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా విశాఖకు తేవలేదని గుర్తుచేసిన ఆయన, అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని విశాఖపై ఇప్పుడు చూపిస్తున్న హఠాత్తు ఆసక్తి రాజకీయ స్వార్థమేనని అన్నారు. విశాఖను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న తీరు ఓర్చుకోలేక జగన్ రెడ్డి చిచ్చు రేపాలనే కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. అదీగాక వచ్చే నెలలో ప్రభుత్వం విశాఖపట్నంలో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు నిర్వహించబో తోందన్న జీవీ ఆ సందర్భంలో నగరాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిలో నిలపాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని దెబ్బ తీయడానికి జగన్‌రెడ్డి ఇలాంటి అలజడి పర్యటనలు చేపడుతున్నారని విమర్శించారు. ప్రజల అభివృద్ధి, రాష్ట్ర ప్రగతిపై కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా జగన్ చేస్తున్న ఈ రాజకీయ నాటకాల్ని ప్రజలు ఇక ఎట్టి పరిస్థితుల్లే నమ్మే అవకాశం లేదన్నారు. రోజురోజుకీ అడ్రెస్ కోల్పోతున్న వైఎస్సార్‌సీపీ గ్రాఫ్‌ను పెంచుకోవడం, క్యాడర్‌ను కాపాడుకోవడానికే జగన్ యాత్రల డ్రామాలు చేస్తున్నార న్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సరైన సమయంలో సరైన కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయంగా కనిపిస్తోందనీ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు.

# వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ ఈద సాంబిరెడ్డికి అభినందన





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
75– తాళ్లూరు గ్రామానికి చెందిన ఈదా సాంబిరెడ్డి వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్‌గా ఎన్నికైన ఆయనను తన నివాసంలో అభిమానులు అభినందించారు. ఈదా గతంలో పెదకూరపాడు ఎంపీపీగా,క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా పనిచేశారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసినందుకు అధిష్ఠానం ఈ అవకాశం ఇచ్చిందని సాంబిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనుముక్కల సుధాకర్ రావు ఇనుముక్కల అచ్చేశ్వరరావు,భూతం బాబూరావు,భూతం నరసయ్య,సర్పంచ్ ఇనుముక్కల ముసలయ్య పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో కల్తీ మద్యం ఏరులై పారింది



**తెనాలి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరిగినా దాని మూలాలు వైసీపీ లోన్ ఉంటాయని పలువురు టీడీపీ నాయకులు విమర్శించారు. తెనాలిలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఖుద్దూస్ మాట్లాడుతూ కల్తీ మద్యం కేసులో తెనాలి వైసీపీ పాత్ర ఉంది అనడానికి నిదర్శనం కొడాలి శ్రీనివాసరావు ఉదంతమని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారిందన్నారు. కల్తీ మద్యం ద్వారా ఆ పార్టీ ప్రముఖ నాయకులు తమ జేబులు నింపుకున్నారని ఆరోపించారు. ప్రస్తుత కేసులో నిందితులంతా వైసిపి కోవర్టులేనని అన్నారు. కల్తీ మద్యం తాగి గత వైసీపీ ప్రభుత్వంలో ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆ పాపం వైసీపీ పాలకులదేనన్నారు. కల్తీ మద్యం కేసులో సాక్షాత్తు తెనాలి మాజీ ఎమ్మెల్యే అనుచరుడే ఉండడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. సమావేశంలో జొన్నాదుల మహేష్, ఫజల్ ఖాన్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ ఆంజనేయులు, మల్లవరపు విజయ్, వసంతం అశోక వర్ధన తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పనులను పరిశీలించిన జెసి

**గుంటూరు మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా“ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు” లో. భాగముగా గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, మోతడక గ్రామాలలో జరుగుచున్న రీ సర్వే పనుల జాయింట్ కలెక్టర్ గుంటూరు పరిశీలించారు, రైతులతో మాట్లాడి సర్వే జరిగే ప్రక్రియ సజావుగా సాగుతున్నాయా లేవా అని తెలుసుకున్నారు, కార్యక్రమంలో శ్రీయుత అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే మరియు భూమీ రికార్డులు గుంటూరు , ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, డిప్యూటీ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ తహశీల్దార్ తాడికొండ , పాల్గొన్నారు.



# పెదనందిపాడు కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో విద్యార్థులకు జిఎస్టీ పై అవగాహన

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల లో విద్యార్థులకు జిఎస్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం పిఎఎస్ కళాశాలలో జిఎస్టీ ( గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్)2.0 రిఫార్మ్స్ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం లో పాల్గొన్న కామర్స్ డిపార్ట్మెంట్ పాల్గొన్న అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులకు జి ఎస్ టీ లోని వివిధ స్లాబ్ లు మరియు జి ఎస్ టీ 2.0 రిఫార్మ్స్ వలన కలిగే ప్రయోజనాలను వివరించడం అయినది, అంతేకాకుండా విద్యార్థినీ విద్యార్థులకు %+ూ% పై ఎలక్యూషన్, వ్యాసరచన మరియు చిత్రలేఖనం పై పోటీలు నిర్వహించి విన్నర్స్ కు మెరిట్ సర్టిఫికెట్స్ మరియు ప్రైజులు ఇవ్వడం జరిగినది. ఎలక్ట్రిషన్ నందు సీనియర్ సి. ఈ.సి చదువుతున్న జె.సింధు ప్రియా ప్రథమ స్థానంలో నిలవగా టీ కృపా అమృత ద్వితీయ స్థానంలో నిలిచినారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బి.ఎస్సి లో సి. హెచ్ లక్ష్మీ ప్రణతి ప్రథమ స్థానంలోనూ, జూనియర్ సీ. ఈ. సీ లో నాగ శ్రీరామ్ ద్వితీయ స్థానంలోనూ మరియు సీనియర్ సి. ఈ.సి లో జి అమ్ములు తృతీయ స్థానంలో నిలిచారు. చిత్రలేఖనం పోటీలలో సీనియర్ ఎం.పీ.సీ పి వైష్ణవి ప్రథమ స్థానంలో, ప్రథమ బీ.ఎస్సీలో వాసిమల్ల రాజి మరియు ప్రథమ బీ.కాంలో జి యశస్విని తృతీయ స్థానంలో నిలిచినారు.



ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి వీర రాఘవయ్య, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కె ప్రతాప్ కుమార్ , ఫిజికల్ డైరెక్టర్ డా పాతూరి శ్రీనివాస్ , అధ్యాపకులు మరియు అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

## – రెండో విడత భూ సమీకరణను నిరసిస్తూ 100వ రోజుకు చేరిన జే కే ఆర్ దీక్షలు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** రైతులకు అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని ఏఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు అన్నారు. రెండో విడత భూ సమీకరణ నిరసిస్తూ రాజధాని పరిసర ప్రాంత రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు నిడుముక్కల గ్రామంలో చేస్తున్న నిరాహార దీక్ష 100వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ అమరావతి రాజధాని ప్రాంత రైతులు, రైతు కూలీల సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరావు (జెకెఆర్)స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణం కోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు 1250 గజాల స్థలం, ఎకరాకు కోటి రూపాయలు ఇవ్వాలని నిడుముక్కల గ్రామంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 100వ రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జెకెఆర్ భక్తిశ్రద్ధలతో చండి యాగం (హోమం) నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం కోటీశ్వరులు కావాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఏ ఆర్ ఎస్ పార్టీ పని చేస్తుందన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి మైనార్టీల కోసమే పార్టీ పెట్టామని వారినే ముఖ్యమంత్రి చేస్తామన్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని ప్రాంత రైతులు, వ్యవసాయ కూలీలు పనులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆయన



ఆందోళన వ్యక్తం చేశారు. వీరికి నెలకు 10,000 రూపాయలు ఇవ్వాలని జెకెఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని చండీ యాగం నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాలలో రైతులతో సమావేశాలు నిర్వహించి మోసం చేసిందని, ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలతో భూముల ధరలు అమాంతంగా పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించకుండా నిర్ణయాలను తరచూ మార్చుకోవడం కారణంగా నమ్మి భూములిచ్చిన రైతులు పరిసర ప్రాంత ప్రజలు నానా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటి వం–కు ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుపై స్పష్టత లేదని, ఏం జరుగుతుందో కూడా తెలియని గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ఏ అడుగు వేయాలన్నా రైతుల అభిప్రాయాలను పరిగణ లోకి తీసుకొని భూ సమీకరణకు వెళ్లాలని, ఒక వేళ తప్పనిసరి పరిస్థితుల్లో ప్రభుత్వం భూ సమీ కరణకు వెళితే రైతుకు ఎకరాకు రూ.కోటి పరిహారం చెల్లించడంతో పాటు, 1250 గజాలు రిటర్న్ బుల్ ప్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంజనం పద్మావతి, వివిధ జిల్లాల నాయకులు, రాజధాని వ్యవసాయ రైతు కూలీలు ఆయనకు మద్దతు తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు.

# కళ్ళుండీ చూడలేని కబోది ప్రభుత్వం

**– ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి**
**– ఫించన్ తీసేసిన దివ్యాంగుడికి స్ఫూర్తి ఫౌండేషన్ అండ**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**
చిన్నతనంలోనే అమ్మా నాన్నా ఇద్దరినీ పోగొట్టుకున్నాడు. ఆపై వినికిడి శక్తిని కూడా కోల్పోయాడు. ఆదుకునేందుకు అయిన వారు సైతం లేరు. అయినా మొక్కవోని మనోధైర్యంతో ముందుకు సాగాడు. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో క్రమశిక్షణగా విద్యను అభ్యసించాడు.
ప్రస్తుతం గ్రూప్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఇతని పేరు దాసరి మరియబాబు. గుంటూరు నగరంలోని బొంగరాలబీడుకు చెందిన మరియబాబుకు వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా కల గత ప్రభుత్వంలో దివ్యాంగుల కోటాలో సక్రమంగా ఫించన్ అందింది. కాబట్టి తన బతుకు బండితో పాటు చదువు సంధ్యలను కూడా ఎలాగొలా నడిపించుకుంటూ వచ్చాడు. అయితే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్యాయంగా తొలగించిన దివ్యాంగుల పెన్షనర్ల జాబితాలో ఇతనికి కూడా చోటు దక్కింది. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు 40శాతం వైకల్యం ఉంటే.. వారు ఫించన్ పొందేందుకు పూర్తిగా అర్హులు. అయితే మరియబాబుకు 80శాతం వినికిడి లోపం ఉన్నా కూడా ఆయనను అనర్హుడిగా అధికారులు ప్రకటించారు. అదేమని అడిగితే పునః పరిశీలన చేస్తామని చెబుతూ కాలయాపన చేస్తున్నారు తప్ప తనకు న్యాయం చేయడం లేదని మరియబాబు ఆరోపించారు.
ఈ నేపథ్యంలో తన లక్ష్య సాధనకు ఆటంకం కలిగి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలైన ఆలా కిరణ్, కాటూరి విజయ్ వద్ద తన ఆవేదనను, ఆందోళనను వ్యక్తం చేశారు. దీంతో వెంటనే స్పందించిన కిరణ్, విజయ్ ఇద్దరూ సదరు విషయాన్ని గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) దృష్టికి తీసుకెళ్లారు. వారు మల్లెల శంకర్‌రెడ్డి అనే దాత ద్వారా శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి చేతుల మీదుగా మరియబాబుకు ఆర్థిక సాయం అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, విధివంచితులైన దివ్యాంగుల పట్ల ఈ ప్రభుత్వం అత్యంత క్రూరంగా వ్యవహరిస్తోందని, పింఛన్ల మీద ఆధారపడి జీవించే దివ్యాంగుల విషయంలో రాజకీయాలు చేయడం అత్యంత దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఆర్థిక భారం పేరుతో దివ్యాంగుల పింఛన్లు తొలగించడానికి కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఆర్భాటాల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్, మంత్రి నారా లోకేష్ చేసే ఖర్చులో ఈ అభాగ్యులకు ఇచ్చేది అణువంత కూడా కాదని స్పష్టం చేశారు. దివ్యాంగుల కష్టాలను కళ్లుండీ చూడలేని ఈ ప్రభుత్వమే అసలైన మానసిక వైకల్యంతో బాధపడుతున్న కబోది ప్రభుత్వమని ఆయన తేల్చి చెప్పారు. దివ్యాంగులకు వైయస్సార్సీపీ అండగా నిలబడి పోరాడుతుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మనోధైర్యం చెప్పారు.
ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), దూపాటి వంశీ, ఆబిద్, బత్తుల దేవానంద్, షేక్ రబ్బానీ, గనిక జాన్సీ, ఆలా కిరణ్, కాటూరి విజయ్, సమీవుల్లా, మేకా రవి, నందేటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# పది రోజుల్లో ఆటోనగర్ అభివృద్ధి పనులు

- రూ.50 లక్షలతో ప్రారంభిస్తాం
- కచ్చా డ్రైయిన్లు, రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం
- రోడ్లపై ఆక్రమణలు తొలగించాలి
- అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి
- ఆటోనగర్‌లో పర్యటించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఆటోనగర్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అన్నారు. మరో పది రోజుల్లో రూ. 50 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతాం. అభివృద్ధికి పనులకు స్థానికులు సహకరించాలి అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ కోరారు. బుధవారం ఏపీ ఇండస్ట్రియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కమిషనర్ నరసింహారావుతో కలిసి ఆటోనగర్ ప్రాంతంలో పర్యటించారు. వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో స్థానికులతో మాట్లాడారు. కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణల కారణంగా శానిటేషన్ పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో యూనియన్ నాయకులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఏర్పాటు చేసిందని, దీని ద్వారా అన్ని మౌలిక వసతులు కల్పించనుందని తెలిపారు. ఆటోనగర్ ప్రాంతంలో సుమారు 30 వేల మంది పనులు చేస్తుంటారని అన్నారు. ఇక్కడ కచ్చా డ్రెయిన్లు, వీధి దీపాలు, వెట్ మిక్స్ రోడ్ల నిర్మాణం వెంటనే చేపడతామని వెల్లడించారు. పూర్తి స్థాయి అభివృద్ధికి సుమారు కోటి రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నామని, అయితే ప్రస్తుతం రూ. 50 లక్షలతో పనులు చేపట్టనున్నామని తెలిపారు. స్థానిక వ్యాపారులు తమ టైర్లు, ఇతర వాహనాలను రోడ్లపై ఉంచుతున్నారని, శానిటేషన్, రోడ్ల నిర్మాణం వంటి పనులకు అడ్డంకిగా ఉంటాయని చెప్పారు. వెంటనే వీటిని తీసివేస్తే అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతాయని వెల్లడించారు. ఇప్పటికే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఆటోనగర్ ను మరింత పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత తనదని స్పష్టం చేశారు.

# ఎస్.జి.ఎస్.ఎస్ డేటా అప్ లోడ్ చేయాలి

## విస్తృత స్థాయిలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు






**గుంటూరు, మేజర్ న్యూస్:** సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ (ఎస్.జి.ఎస్.ఎస్) కార్యక్రమాల డేటా పోర్టల్ లో తక్షణం అప్ లోడ్ చేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. మంగళ, బుధ వారాల్లో నిర్వహించిన కార్యక్రమాల అప్ లోడ్ చేయడంలో జాప్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఆయా శాఖలు చేపడుతున్న కార్యక్రమాలు జీఎస్టీ పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. 10, 11 తేదీల్లో ఏ.సి కళాశాలలో జీఎస్టీ తగ్గిపు ధరల పట్ల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎగ్జిబిషన్ ద్వారా ప్రజల్లో అవగాహన, తగ్గిన ధరల ప్రయోజనాలు అందజేయాలని సూచించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వలన వివిధ రంగాల్లోని వస్తువులపై తగ్గిన పన్నుల శాతం పై ప్రజలకు అవగాహన కల్పించటానికి బుధవారం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ (ఎస్.జి.ఎస్.ఎస్) కార్యక్రమాలు జిల్లాలో విస్తృత స్థాయిలో నిర్వహించారు. గుంటూరు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థల్లోను, పొన్నూరు, తెనాలి మున్సిపాల్టీలలో అన్ని మండలాల్లోని పాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు జీఎస్టీ 2.0 పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రాథమిక, ఉన్నత విద్యా, మున్సిపల్, రెవెన్యూ, పన్నుల , పంచాయితీ శాఖల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులలో జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం వలన విద్య, స్టేషనరీ వస్తువులతో పాటు వివిధ గృహోపకరణ వస్తువులు, మందులు, ఆటోమొబైల్స్, నిర్మాణ సామగ్రి పై జీఎస్టీ పన్ను రేట్లు గణనీయం తగ్గాయని వివరించారు. ఇవి సెప్టెంబరు 22 నుంచి అమల్లోకి వచ్చాయని, జీఎస్టీ తగ్గింపుతో సూమారు రూ. 8000 కోట్లు రుపాయిలు ఆదాయం పొదుపు అవుతుందని తెలిపారు. ఈ పొదుపుతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ప్రతి నెల వారి ఖర్చు ఆధారంగా నెలకు రూ. 2000 నుంచి రూ. 10000 వరకు ప్రయోజనం పొందుతున్నారని అవగాహన కల్పించారు. సదస్సుల్లో వస్తువులపై తగ్గించిన జీఎస్టీ శాతం వివరాలు తెలియచేసే కరపత్రాలు పంపిణీ చేశారు. విద్యా సంస్థలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

# కారంపూడిలో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత..!!

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. అవి సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా, కేసు నమోదు చేశామని ఎస్ఐ వాసు తెలిపారు.

**విచ్చలవిడిగా బియ్యం ఎగుమతి**

బియ్యం ఎగుమతులు మూలాలు కారంపూడి నుండి కనబడుతున్నాయి. పేదల నోటికాడి బియ్యాన్ని డీలర్ల వద్ద తక్కువకి కొనుగోలు చేయటం వాటిని ఎగుమతి ద్వారా కోట్లు గడించడం వ్యాపారులకు సరిపడిగా మారింది. అధికారులకు ఎంతో కొంత ముట్ట చెప్పడంతో అధికారులు కూడా చూసిచూన్నట్లు వ్యవహరిస్తు న్నట్లు తెలుస్తోంది. గతంలోనూ పలుమార్లు ఇదే పరిస్థితి నెలకొనగా వాటిపై 6 ఏ కేసులు నమోదైనప్పటికీ చర్యలు లేకపోవడంతో దొంగ బియ్యం మాఫియాకు అడ్డు ఆపు లేకుండా పోతుందనేది నగ్నసత్యం.

**వారే పోలీసులకు సమాచారం ఇవ్వడం**

వాహనాలలో బియ్యం ఎక్కించడం వాటిని పక్కదారి మళ్ళించడం తోపాటు తక్కువగా ఉన్న వాహనాన్ని పోలీసులకు వారే సమాచారం ఇచ్చి పట్టుకోమని చెబుతున్నట్లు సమాచారం. దీంతో అర్థం కాని పోలీసు అధికారులు మాట వేసి చిన్న వాహనాలను పట్టుకోవడం.

**అభం శుభం తెలియని డ్రైవర్లు బలి**

పేదల బియ్యం మాఫియాకు అభం శుభం తెలియని డ్రైవర్లు బలవుతున్నారు. చిన్నపాటి సొమ్ముకు ఆశపడి వారి లొంగిపోవడంతో వారి లైసెన్సులు రద్దు కావడం ద్వారా కుటుంబ పోషణ కష్ట సాధ్యంగా మారుతుంది. యజమాని నీ కాపాడేందుకు డ్రైవర్లే తప్పు చేసినట్లుగా ఒప్పుకోవడంతో వీరు కేసులు పాలు కావడం ద్వారా కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి.

**రౌడీ షీట్లు ఓపెన్ చేస్తాం అన్న ప్రభుత్వం**

పేదల బియ్యం ఎగుమతి చేసే విషయంలో అక్రమార్కులపై రౌడీ సీట్లు ఓపెన్ చేస్తామని చెబుతున్న ప్రభుత్వ పాలకులు వాటిని ఆచరించడంలో నత్తనడక నడుస్తున్నాయి. బియ్యం ఆపాను అరికడుతున్నమన్న పాలకులు అధికారులకు పగటిబందీగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని ఆచరించడంలో జాప్యం జరుగుతున్న కారణంగా అధికారులు పట్టినట్లు వ్యవహరించడంతో రేషన్ మాఫియా ఆగడాలకు అడ్డు ఆపు లేకుండా పోతుంది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలు ఇటువంటి వారి వల్ల నీరుగారి పోతున్నాయని ప్రజల విమర్శలు లేకపోలేదు.

**అధికారుల నిర్లక్ష్యం**

బియ్యం మాఫియా ను అడ్డుకోవడంలో అధికారుల నిర్లక్ష్యమే కారణంగా చెప్పవచ్చు. కారంపొడి మొదలుకొని జిల్లాలోని నరసరావుపేట, చిలకలూరిపేట ఒంటి ప్రధాన పట్టణాలలో సైతం రేషన్ మాఫియా రెచ్చిపోతూనే ఉంది. ప్రతి నెల ప్రజల నోటికాడి బియ్యం దొడ్డి దారిన కంటైనర్లతో సముద్రాలు దాటి వెళుతున్నప్పటికీ అధికారులు ముడుపులు పుచ్చుకొని చూసిచూ అన్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా కారంపూడి లో దొరికిన బియ్యం విషయంలో ఎంతవరకు నిజమో ఎంతవరకు అబద్ధమో తేలాల్సి ఉంది. దీనిపై అధికారులు నిగ్గు తేడాల్సి ఉంది.

## అమరావతి రాజధాని ప్రస్తావన

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. 2016 జనవరి నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాత్కాలిక సచివాలయ భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. అప్పటి టీడీపీ ప్రభుత్వం రాజధాని నగర నిర్మాణం కోసం సింగపూర్ ఆధారిత అస్కెన్డాస్-సిగ్బ్రిడ్జ్, సెంకోకార్ డెవలప్‌మెంట్ కన్సార్టియాన్ని ప్రారంభించింది. కొత్త రాజధాని నిర్మాణం కోసం బ్యాంకుల నుంచి రుణాలు వచ్చాయి. అమరావతి నిర్మాణంతో పాటుగా అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ వే, కర్నూలు, కడప ఫీడెర్ రోడ్ల మద్దతుతో కొనసాగుతున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు.. అనంతపురం, గుంటూరు, కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాల నుంచి అమరావతికి వేగవంతమైన రహదారి దిశగా అడుగులు వేశారు.

**అమరావతిలో సంస్థలు, యూనివర్శిటీల ఏర్పాటు**

అమరావతిలో కేంద్ర ప్రభుత్వ సంస్థలతో పాటుగా పలు కంపెనీలు, సంస్థలను అమరావతిలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి. ఎస్ఆర్ఎం యూనివర్శిటీ, వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) అమరావతిలో క్యాంపస్‌లు ఏర్పాటు చేశాయి. అమృత యూనివర్శిటీ, అమిటీ, ఇండోర్-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ కింగ్స్ కాలేజ్, లండన్ సహకారంతో ఇతరులు వారి క్యాంపస్ ఏర్పాటు చేశారు. 2019 మే నాటికి తాత్కాలిక సచివాలయం, తాత్కాలిక అసెంబ్లీ, తాత్కాలిక హైకోర్టు భవనాలు మినహా మిగిలిన పనులన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. ఒకటి రెండేళ్లలో రాజధాని నగరానికి ఓ రూపం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. అమరావతిలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం గృహ నిర్మాణాలు ప్రారంభమ య్యాయి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం అమరావతి పరిధిలోని మంగళగిరి మండలం నవులూరు దగ్గర నిర్మించారు.

**జగన్ సర్కార్ - మూడు రాజధానులు**

2019 ఎన్నికల తర్వాత వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పరిస్థితి మొత్తం మారిపోయింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనూహ్యంగా రాజధాని వికేంద్రీకరణను తెరపైకి తెచ్చింది. రాజధాని అంశంపై ప్రభుత్వం నియమించిన జీఎన్ఆర్ కమిటీ రాజధాని వికేంద్రీకరణను సూచించింది. మూడు ప్రాంతాల్లో మూడు రాజధానులు ఉండాలని అభిప్రాయపడింది. అమరావతిని శాసన రాజధానిగా, విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధానిగా, కర్నూలు న్యాయ రాజధానిగా ప్రతిపాదించారు. ఆ వెంటనే అమరావతి ప్రాంత రైతుల నుంచి వ్యతిరేకత వచ్చింది. వెంటనే దీక్షలు, నిరసన ప్రదర్శనలు చేపట్టారు.

**వికేంద్రీకరణ బిల్లు**

జగన్ సర్కార్ రాజధాని వికేంద్రీకరణపై అధ్యయనం కోసం బీసీజీ సంస్థను నియమించగా.. బీసీజీ ఓ నివేదికను తయారు చేసింది. దీనిపై నిర్ణయం తీసుకోవడానికి హైపవర్ కమిటీని నియమించారు. ఆ కమిటీ నివేదికను కేబినెట్ ఆమోదించింది. ఆ వెంటనే 2020 జనవరి 20న శాసనసభలో ఆంధ్రప్రదేశ్ వికేంద్రీకరణ, మూడు ప్రాంతాల అభివృద్ధి బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

**బిల్లుకు ఆమోదముద్ర**

ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అమరావతి రైతుల అసెంబ్లీ ముట్టడి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. శాసనమండలిలో ప్రవేశపెట్టిన రాజధాని వికేంద్రీకరణ, సీఆర్డీఏ ఉపసంహరణ బిల్లులపై వైఎస్సార్‌సీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాడీవేడీగా చర్చ జరిగింది. టీడీపీ రూల్ 71ను ఉపయోగించి బిల్లులను ప్రవేశపెట్టకుండా అడ్డుకోవాలని ప్రయత్నం చేసింది. రూల్ 71పై చర్చ పూర్తైన తర్వాత.. బిల్లులను సెలెక్ట్ కమిటీకి పంపుతున్నట్లు అప్పటి శాసనమండలి ఛైర్మన్ షరీఫ్ ప్రకటించారు. అమరావతిని కేవలం శాసన రాజధానిగా పరిమితం చేసి, విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధానిగా, కర్నూలు న్యాయ రాజధానిగా మార్పులు చేసిన చట్టానికి 2020 జూలై 31న గవర్నర్ ఆమోదముద్ర వేశారు.

**అమరావతి రైతుల పాదయాత్ర**

ఈ ప్రక్రియ జరుగుతుండగానే అటు అమరావతి ప్రాంత రైతుల ఉద్యమం కొనసాగింది. ఆ తర్వాత 2021 డిసెంబరు 17 నాటికి అమరావతి రాజధానిగా కొనసాగించాలని రాజధాని ఐక్య కార్యాచరణ సమితి నాయకత్వంలో కొనసాగిన రైతుల పోరాటానికి రెండేళ్లు పూర్తయ్యింది. రైతులు ఈ సందర్భంగా న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు 45 రోజుల పాదయాత్ర చేపట్టారు. అమరావతిలో ప్రారంభమైన ఈ యాత్ర తిరుపతిలో ముగిసింది. ముగింపు సభలో విపక్షాల నేతల పాల్గొని పోరాటానికి మద్దతు తెలిపారు. అమరావతి ఉద్యమం కొనసాగుతున్న సమయంలో పలువురు రైతులపై కేసులో నమోదయ్యాయి. కొంత మంది రైతులు ప్రాణాలు సైతం కోల్పోవడంతో రాష్ట్రం హీటెక్కింది.

**ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్లు**

ఇటు రాజధాని వికేంద్రీకరణను సవాల్ చేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు కోర్టులో విచారణకు ముగ్గురు సభ్యులతో ప్రత్యేక ధర్మాసనాన్ని హైకోర్టు ఏర్పాటు చేసింది. అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరి, న్యాయమూర్తులు జస్టిస్ ఎ.వి. శేషసాయి, జస్టిస్ ఎం. సత్యనారాయణమూర్తి ఉంటారు. 2020 జనవరి 24 గురువారం నుంచి ఈ ధర్మాసనం విచారణ చేపట్టింది. హైకోర్టు తీర్పు వచ్చేవరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించింది. ఆ తర్వాత ప్రధాన న్యాయమూర్తి మహేశ్వరి బదిలీ అయ్యారు.

అమరావతికి ఊపిరి పోసిన ఏపీ ఎన్నికలు

2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించడంతో.. అమరావతికి మళ్లీ మహర్దశ మొదలైనట్లయ్యింది. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి మాత్రమే రాజధానిగా కొనసాగుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అమరావతి నుంచే ఆయన పాలన సాగిస్తున్నారు. ఏపీ రాజధాని నిర్మాణం కోసం కేంద్రం కూడా బడ్జెట్ 2024-25లో రూ. 15 వేల కోట్ల ప్రత్యేక సాయం ప్రకటించింది

# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసాపై హర్షం



**తెనాలి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఆర్థిక తోడ్పాటు అందించడం అభినందనీయమని చిన్నరావూరు ఆటో డ్రైవర్లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక చిన్నరావూరు రైల్వే స్టేషన్ సెంటర్లో ఆటో డ్రైవర్లు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కోగంటి రోహిత్, రాష్ట్ర ఐటీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్, జొన్నాదుల మహేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కోగంటి రోహిత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రూ.15 వేలు ఆర్థిక భరోసాగా అందించడం ముదావహమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని సూపర్ సిక్స్ అమలు చేయడం మాత్రమే కాక ఎన్నికల్లో చెప్పిన విధంగా అన్ని వర్గాలను ఆదుకునే విధంగా ఒక వైపు సామాజిక మరో వైపు అభివృద్ధి దాయకంగా రాష్ట్ర ప్రజలు ఉండాలనే సంకల్పంతో పని చేస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి తెనాలి పట్టణ అధ్యక్షులు అన్నం పిన్నారావు, రాములు నాయక్, కొర్ర లక్ష్మణ్, శ్రీనివాస్ నాయక్, అమర్సింగ్, రాంచంద్, కె.లక్ష్మణరావు, హరి నాయక్, బాల కృష్ణ నాయక్, కృష్ణ, శేషు, రాజేష్, నానిక్య, సీతా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ - పంట నమోదుతోనే రైతులకు రాయితీలు

**– జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు**



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** రైతులందరూ తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం జగ్గారావు అన్నారు బుధవారం మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో జరుగుతున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని, సూపర్ చెక్ రికార్డ్స్ ను ఆయన పరిశీలించారు. గ్రామ హార్టికల్చర్ అసిస్టెంట్ ఆన్లైన్లో నమోదు చేసిన ఈ పంట లోని సర్వే నెంబర్స్, సాగు చేసిన పంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం వరి పంట 40 రోజులు మరియు పిలక దశలో ఉన్నందున రైతులు ఉదయాన్నే పంటను పరిశీలించి పంటకు ఆశించిన చీడపీడల ఉధృతిని బట్టి మాత్రమే సస్యరక్షణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా అవసరం లేకపోయినా కానీ పురుగుమందులను వాడటం వల్ల రైతులకు మేలు చేయు మిత్ర పురుగులైన సాలీడు మరియు తూనీగలు నశించడం జరుగుతుందని అని తెలిపారు. పంటకు బలం చేకూర్చేందుకు ఎరువులను విదేయించేటప్పుడు పొలమునందు తక్కువ నీరు ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు తెలిపారు దీని ద్వారా పంటకు ఎరువుల లభ్యత పెరుగుతుందని తెలిపారు. వరి పంటలు ప్రస్తుతం ఎలాంటి చీడపెడలు లేవని రైతులు సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ శేషుబాబు, విహెచ్ఎ నరేష్,ఎంపీఈవో రవి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## లైఫ్ టైం అచీవ్ మెంట్

# అవార్డు స్వీకరించిన మహిళాశిరోమణి డాక్టర్. స్వర్ణలత దేవి



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయిలో క్రిస్టియన్ ఫెడరేషన్ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును అన్ని రంగాలలో విశిష్టమైన సేవలు చేసిన డాక్టర్.మెట్టిశిల స్వర్ణ లత దేవి కి హైదరాబాదు రవీంద్ర భారతి వేదికపై క్రిస్టియన్ ఫెడరేషన్, యునెస్కో సంయుక్తంగాప్రపంచ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. డాక్టర్ స్వర్ణ లతా దేవి కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు డా. రంజన్ బాబు సతీమణి గా పలు సామాజిక సేవాకార్యక్రమాలలో భాగ స్వామ్యం కలిగి నిరుపేద మహిళా విద్యా, ఆర్థిక సామాజిక ప్రగతికి కృషిచేశారు. అధ్యాపకురాలిగా విధి నిర్వహణలో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు. సాహితి సేవకురాలిగా మహాకవి జాషువా క్రీస్తు చరిత్ర పై పరిశోధన గ్రంథాన్ని వ్రాసి గోల్డ్ మెడల్ పొందారు. క్రైస్తవ విశ్వాసిగా సువార్త పరిచర్యలో భాగంగా పలు ఆధ్యాత్మిక వ్యాసాలు, కావ్యాలు వ్రాశారు. వాటిలో దళిత వేదాంతం వైపు, మతము సమాజము, స్త్రీవాద వేదాంత శాస్త్రం లండన్ లో ప్రచురించబడినవి మరియు ఆంధ్రభూమి దినపత్రిక,వనిత జ్యోతి వార్త వంటి పత్రికలో కూడా వీరి వ్యాసాలు రచనలు ప్రచురిత మైనాయి. డాక్టర్ స్వర్ణలతాదేవి విద్య సామాజిక సేవ ఆధ్యాత్మిక రంగాలలో చేసిన సేవలకు స్పందన విశిష్ట సేవ అవార్డు, విశ్వశాంతి పురస్కారం, ఆచార్య గంగప్ప, సాహితీ పురస్కారం, గుంటూరు జిల్లా ప్రభుత్వం వారికే భువనచంద్ర పురస్కారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ మహిళా అధ్యయన కేంద్రం ఉత్తమ మహిళా పురస్కారం, గుజ్జర్ల మూడి ఫౌండేషన్ విశిష్ట మహిళ అవార్డు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు జిల్లా ప్రభుత్వం ఉత్తమ మహిళా పురస్కారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే జాషువా సాహిత్య పురస్కారం, కొరిటపాడు సుబ్బారావు సెల్వమ్మ ట్రస్టు ద్వారా ఉత్తమ మహిళా పరిష్కారం గుంటూరు రోటరీ క్లబ్ వారి ద్వారా ఉత్తమ సేవ పురస్కారం ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషనర్ ద్వారా రైజింగ్ స్టార్ అవార్డు జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం ద్వారా మహిళా పురస్కారము శ్రేష్టమహిళా అవార్డుల తో పాటు అంతర్జాతీయ వేదికలపై 50కి పైగా పురస్కారాలు అందుకున్నారు. పేద మహిళలు విద్యావంతులు కావాలని ఉమెన్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సదన్ నేతృత్వంలో క్రైస్తవ మహిళా డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేశారు. డాక్టర్ స్వర్ణ లతాదేవి జీవితకాలమంతా బలహీన వర్గాల అభ్యున్నతి కి, సాహితీ సేవకు, ఆధ్యాత్మిక జీవనానికిఅంకితం చేశారు.

మహిళా సాధికారత కొరకు పలు సెమినార్లు వర్క్ షాపులు నిర్వహించారు. సామాజిక సేవలోగలపార మార్థికతను ఇతరులకు వివరించి ఫలితం సాధించిన మహిళామణిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం వెడ్స్ డైరెక్టర్ గా వ్యవహరిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# జిల్లాస్థాయి సెపక్ తక్రా జూనియర్ బాలబాలికల జట్లు ఎంపిక



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా సెపక్ తక్రా జూనియర్ బాలబాలికల జట్టులను ఎంపీక చేయడం జరిగిందని కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. బాలుర జట్టు ప్రాబెల్స్ తీసి రేపు ఎల్లుండి రెండు రోజులు క్యాంప్ జరుగుతుందన్నారు. క్యాంప్ లో టీం ని ఫైనలైజ్ చేయడం జరుగుతుందన్నారు. గర్ల్స్ టీం ని ఫైనల్ చేయడం జరిగింది . ఈ టీము 11, 12 తేదీల్లో చీరాలలో జరిగేటటువంటి రాష్ట్రస్థాయి జూనియర్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ లో పాల్గొంటుందని కార్యదర్శి పి. శివరామకృష్ణ గారు తెలియజేశారు. వారితో పాటుగా జిల్లా పరిషత్ హై స్కూల్ నందిగామ వ్యాయామ ఉపాధ్యాయులు గండు సాంబశివరావు, మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ గుడిపూడి వ్యాయామ ఉపాధ్యాయులు కే. కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ హై స్కూల్ పెద్ద మక్కిన వ్యాయామ ఉపాధ్యాయులు బి అనిల్ దత్త నాయక్ మరియు కోచ్ చిరంజీవి, రవి,శివ లు పాల్గొన్నారు.

**జూనియర్ బాలుర జట్టు సభ్యులు :**

డి.జాన్సన్, ఎం.మనోహర్, ఆర్.సంతోష్ కుమార్, కె.సామియేలు రాజు,కె.చిరంజీవి,కె శ్రీనాథ్, ఎస్ ఎస్ వి ఎన్ 75 తాళ్లూరుపి.మాబీన్, వై.ప్రభుదాస్వి,ద్యా కేంద్రం జూనియర్ కళాశాల సత్తెనపల్లి,నాగ నజీర్వా,సవి కళాశాల నరసరావు పేట,ఎం.ముఖేష్వా,సవి కళాశాల నరసరావుపేట,పి.విజయ్ కుమార్ ప్రగతి జూనియర్ కళాశాల సత్తెనపల్లి నుండి ఎంపికయ్యారు. జూనియర్ బాలికల ఫైనల్ జాబితా ఓ.దీవెన,డి. స్వరూప, ఆర్.లీలా ప్రసన్న జిల్లా పరిషత్, నందిగామ.బి మాధవి, ,జి.గాయత్రి, ఎం. భార్గవి,జిల్లా పరిషత్ గుడిపూడి నుండి ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు.

# ఈ- పంట నమోదుతోనే రైతులకు రాయితీలు. ఎ ఓ రామమ్మ

**మాచవరం , మేజర్ న్యూస్ :** రైతులందరూ తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారినీ రామమ్మ అన్నారు బుధవారం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో జరుగుతున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని, సూపర్ చెక్ రికార్డ్స్ ను ఆమె పరిశీలించారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్నట్లయితే ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను పొందడం జరుగుతుందని ఆమె తెలిపారు. గ్రామ వ్యవసాయ అధికారులు ఆన్లైన్లో నమోదు చేసిన ఈ పంట లోని సర్వే నెంబర్స్, సాగు చేసిన పంటలను పరిశీలించి , త్వరగా పూర్తిచేయాలని ఆమె అన్నారు. ప్రస్తుతం వరి పంట,ఇతర పంటలకు ఉపయోగ పడే యూ రియ మందు కట్టలు గ్రోమోర్ కు వచ్చి ఉన్నాయని, ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే అవసరమైన రైతులకు మాత్రమే అవసరం మేరకే ఇవ్వటం జరుగుతుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఫ్లోరోసిస్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**– క్లోరోసిస్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధికారి గిరిధర్**



**సత్తెనపల్లి, రూరల్ మేజర్ న్యూస్ :** బోర్ వెల్ లోని త్రాగునీటి ద్వారా, పొగాకు సంబంధిత వస్తువుల ద్వారా, బ్లాక్ సాల్ట్, బ్లాక్ టీ వంటివి మితిమీరి ఉపయోగిస్తే ప్రజలు త్వరగా పోరోసిస్ వ్యాధి బారిన పడతారని గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ గిరిధర్ కుమార్ వివరించారు. బుధవారం కంకణాలపల్లి లో జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమము నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా గిరిధర్హా జరై ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ గురించి గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఎంఎల్ హెచ్పి/సిహెచ్ఓ లకు, మండల స్థాయి సూపర్వైజర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు..

ఈసందర్భంగా ప్రోగ్రాం కన్సల్టెంట్ డా. గిరిధర్ కుమార్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ ఏ విధముగా వ్యాపిస్తుందో, దాన్ని ఏ విధంగా నివారించగలరో తెలియజేసినారు. కంకణాలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 3,4,5 తరగతి పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించి నారు. అలాగే కమ్యూనిటీ సర్వే కూడా గ్రామాల్లో చేయాలని వివరించారు. నివారణలో భాగంగా రక్షిత త్రాగునీరు మరియు కాల్షియం, విటమిన్ ఇ, విటమిన్ – సి అధికంగా ఉన్న పండ్లు ,కూరగాయలు తీసుకోవాలన్నారు. అవగాహన కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి/ సిహెచ్ఓ – డి.తిరుమలవేణి, ఆరోగ్య కార్యకర్తలు,రమణమ్మ,,మేరీ వరకుమారి, మరియు అంగన్వాడి , ఆశా కార్యకర్తలు పాల్గొనినారు.

# బొల్లాపల్లి చెరువు లిఫ్ట్ పనులకు సహకరిస్తాం : కలెక్టర్ కృతిక శుక్ల



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న బొల్లాపల్లి గ్రామ ప్రజల కల నెరవేరే సమయం ఆసన్నమైందనీ మండల ప్రజలు అంటున్నారు. బొల్లాపల్లి గ్రామ చెరువును పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా బుధవారం పర్యవేక్షించటంతో గ్రామ ప్రజలలో మళ్లీ ఆశలు చిగురించాయి. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పరిశీలించటానికి వచ్చిన కలెక్టర్ అనంతరం గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు సైడ్ కాల్వలు నిర్మాణం చేపట్టాలని, గ్రామంలో విద్యార్థులు బస్సు షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నారని, ఒక అంగన్వాడీ భవనం నూతన నిర్మాణం కు అనుమతులు ఇవ్వాలని, పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే మండలంలో అగ్రహార భూములు, చుక్కల భూముల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలను త్వరలో పరిష్కారం జరిగేలా చూస్తానని, గ్రామంలో నీటి ఎద్దడి ఉన్నందున ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలను, ఫామ్ పౌండ్ లను ఏర్పాటు చేసుకుని, వర్షపు నీటిని భూమిలో నిల్వ చెయ్యాలని పిలుపునిచ్చారు. బొల్లాపల్లి గ్రామంలో చెరువుకు లిఫ్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పెమ్మసాని నాగేశ్వరరావు, రంగయ్య, సుభాని, దిబ్బయ్య, కోటేశ్వరరావు, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన రామ్ విలాస్ పాశ్వన్

– భారత రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన రామ్ విలాస్ పాశ్వన్ – ఘనం గా..రామ్ విలాస్ పాశ్వన్ 5వ వర్ధంతి

– ఆరుగురు ప్రధాన మంత్రుల క్యాబినెట్ లో కేంద్ర మంత్రి గా పనిచేసిన పాశ్వన్





**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పద్మభూషణ్ రామ్ విలాస్ పాశ్వన్ అంటే కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు పరిచయం అక్కరలేని వ్యక్తి. భారత రాజకీయాల్లో ఐదు దశాబ్దాలు గా చెరగని ముద్ర వేసుకున్నారని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్‌లి పేర్కొన్నారు. పద్మభూషణ్ రామ్ విలాస్ పాశ్వన్ ఐదోవ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణం లోని పరివర్తన ఆశ్రమ పాఠశాల్లో జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. పేరుకు బీహార్ రాష్ట్రమైనా దేశమంతా నా వాళ్లు అనుకునేవాల్లో మొదటి వ్యక్తి పాశ్వన్ అని కొనియాడారు.. న్యాయ శాస్త్రం చదివిన ఈయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో వచ్చి ఎనిమిది సార్లు లోక్ సభకు ఒకసారి రాజ్యసభ కు ఎంపికైయ్యారని తెలిపారు. అంతేకాకుండా వి.పి.సింగ్, దేవెగౌడ, ఐకె గుజ్రరాల్, వాజ్ పాయ్, మన్మోహన్ సింగ్, మోదీ ఇలా ఆరుగురు ప్రధాన మంత్రుల వద్ద పలు శాఖలకు మంత్రిగా పనిచేసి ఆ శాఖలకే వన్నె తెచ్చారని కొనియాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లో పేదలు సామాజిక, రాజకీయ, ఆర్థికాభివృద్ధికి ఆయన ఎంతగానో పాటుపడ్డాడని తెలిపారు. అనంతరం పరివర్తన మానసిక ఆశ్రమ పాఠశాల్లో అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, కారుమంచి గంగరాజు, షేక్, సుభాని, కొరబండి కిషోర్, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 740 ప్రకారం ప్రభుత్వం రాష్ట్రంలో బ్లాక్ బర్లి పొగాకు సాగును పూర్తిగా నిషేధించడం జరిగింది



**నకరికల్లు మేజర్ న్యూస్ :**
అలాగే ఈ పొగాకు సాగును నియంత్రించేందుకు జిల్లా, డివిజన్ మరియు మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. మండల స్థాయిలో తహసిల్దార్ చైర్మన్ గా, మండల వ్యవసాయ అధికారి కన్వీనర్ గా మరియు ఎస్సై, మెడికల్ ఆఫీసర్, ఒక అభ్యుదయ రైతు సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ..... పొగాకు నర్సరీలను, వ్యాపారులను, కంపెనీ ప్రతినిధులను, దళారులను, పొగాకు గోడౌన్ లను మరియు ప్రాసెసింగ్ యూనిట్లను గుర్తించి, వారికి బ్లాక్ బర్లి పొగాకు నకు సంబంధించి 2025-26 సంవత్సరం నుండి రైతులతో ఎటువంటి అగ్రిమెంట్లు చేయరాదని తెలియజేయడం జరుగుతుంది. ఒకవేళ ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమించి బ్లాక్ బర్లి పొగాకు సాగు చేసినట్లయితే అట్టి నర్సరీలను గుర్తించి నాశనం చేసే అధికారం టాస్క్ ఫోర్స్ కమిటీ అధికారులకు కల్పించడం బ్లాక్ బర్లీ పొగాకు సాగుకు సంబంధించి ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. వైట్ బర్లి పొగాకు సాగు చేసే రైతులు తప్పకుండా ఆయా కంపెనీలతో ముందుగా అగ్రిమెంటు చేసుకోవాలి. ఒకవేళ కంపెనీలు రైతులతో అగ్రిమెంట్ చేసుకుని కొనుగోలు చేయనట్లయితే, అట్టి కంపెనీలపై క్రిమినల్ చర్యలు తీసుకొనబడతాయి. అగ్రిమెంటు లేకుండా సాగు చేసే వైట్ బర్లీ పొగాకు కొనుగోలు నకు సంబంధించి ప్రభుత్వం ఎట్టి బాధ్యత వహించదు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ నకరికల్లు మండలంలోని చాగల్లు గ్రామంలో బ్లాక్బర్లీ పొగాకు నిషేధంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే దేవదాస్ మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండలంలో ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ బ్లాక్ బర్లీ పొగాకు సాగును పూర్తిగా అరికట్టేందుకు ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే. పుల్లారావు డిప్యూటీ తహసిల్దారు శ్రీ టీ. కొండారెడ్డి రెవిన్యూ ఇన్స్పెక్టర్ సిద్దయ్య పంచాయతీ సెక్రెటరీ మల్లి కార్జున రావు అభ్యుదయ రైతు శ్రీ చల్లా వెంకట్రావు మరియు గ్రామ రెవెన్యూ అధికారి పీరా ,ఎంపీ ఓ జే. వెంకయ్య, గ్రామ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మండల సమావేశం వాయిదా

– ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. సమావేశం జరపటానికి కావలసిన ఎంపీటీసీ సభ్యుల సంఖ్య తక్కువగా ఉండటమే దీనికి కారణం. మొత్తం ఏడు మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. సమావేశం కోరం కావడానికి నలుగురు సభ్యులు అవసరం కానుంది. సమావేశం కు టిడిపి, జనసేన పార్టీకి చెందిన 2 మాత్రమే సమావేశం కు హాజరైనారు. మిగిలిన ఐదుగురు సభ్యులు గైర్హాజరు అయ్యారు. వారు వైసిపి పార్టీకి చెందినవారు కావటం గమనార్హం. వైసిపి ఎంపీటీసీగా ఉన్న ఇంటూరి పద్మావతి ఎంపీపీ కార్యాలయానికి వచ్చారు. ఆమె హాజరు పుస్తకంలో మాత్రం సంతకం చేయలేదు. దీనివల్ల కేవలం ఇద్దరు సభ్యులు మాత్రమే హాజరైనట్లుగా అధికారులు గుర్తించారు. సమావేశం గురించి తెలుసుకున్న మండల స్థాయి అధికారులు మాత్రం హాజరయ్యారు. రూరల్ మండలంలో అధిక శాతం వైసీపీ ఎంపీటీసీలు ఉన్నా... తమకు పనులు కేటాయింపులో ప్రస్తుత అధికార పార్టీ వివక్షత చూపుతోందని అందుకనే తాము సమావేశం కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వైసీపీకి చెందిన పలువురు ఎంపీటీసీ సభ్యులు తెలిపారు. ఈనెల 24వ తేదీ లోపు మరల సమావేశం నిర్ణయించే తేదీని ప్రకటిస్తామని ఎంపీడీవో బండి శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు.

# వస్తువులు పోయిన వెంటనే పోలీసులను సంప్రదించండి

– 1 పట్టణ సీఐ ఎం.వి చరణ్



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోల్డ్ చైన్ పోయిందని బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సీఐ ఎం.వి. చరణ్ తక్షణమే స్పందించి క్రైమ్ విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. క్రైమ్ డిపార్ట్మెంట్ సమర్థంగా విచారణ జరిపి, గోల్డ్ చైన్‌ను తిరిగి స్వాధీనం చేసుకుంది. అనంతరం ఆ చైన్‌ను బాధితుడికి అప్పగించారు ఈ సందర్భంగా సీఐ ఎం.వి. చరణ్ ప్రజలు ఏదైనా వస్తువు పోయిన వెంటనే పోలీసులను సంప్రదించాలని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం సిద్ధంగా ఉంటారని తెలిపారు.

# టిడ్కో గృహాలపై కమీషనర్ సమీక్ష



**తెనాలి, మేజర్ న్యూస్ :**
టిడ్కో గృహాలపై మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం తన ఛాంబర్ లో టిడ్కో, హౌసింగ్, మున్సిపల్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. టిడ్కో నిర్మాణాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పూర్తైన గృహాలు, ఆగిపోయిన నిర్మాణాల వివరాలను తెలుసుకున్నారు. పూలే కాలనీలో ఆగిన టిడ్కో గృహ నిర్మాణలపై క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాలకు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. నిర్మాణ పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, హౌసింగ్ ఈఈ భాస్కర్, టిడ్కో డీ ఈఈ సేతుబాబు, మున్సిపల్ డీఈ లు ఆవుల శ్రీనివాస్, కె శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మాచర్ల యూనియన్ బ్యాంక్‌పై ఖాతాదారుల ఆగ్రహం!



**మాచర్ల మేజర్ న్యూస్ :**
భోజన విరామం పేరుతో బ్యాంకు తలుపులు మూసివేసి ఖాతాదారులను ఇబ్బందులకు గురిచేసిన ఘటన బుధవారం మాచర్ల పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని శ్రీశైలం రోడ్ లో గల యూనియన్ బ్యాంక్ సిబ్బంది మధ్యాహ్నం సమయంలో భోజన విరామం పేరుతో బ్యాంకుకు తాళాలు వేయడంతో, డబ్బులు జమ చేయడానికి, ఉపసంహరించుకోవడానికి వచ్చిన ఖాతాదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భోజన విరామ సమయాన్ని రద్దు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, కొన్ని బ్యాంకులు ఇంకా పాత పద్ధతిలోనే వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాచర్ల యూనియన్ బ్యాంక్ సిబ్బంది ఈ విధంగా ప్రవర్తించడం పట్ల స్థానికులు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఖాతాదారులలో కొందరు వెంటనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయగా, "మీరు ఆ బ్యాంకులో ఖాతాదారులు కానందున ఫిర్యాదు స్వీకరించలేము" అనే సమాధానం ఇవ్వడంతో ప్రజలు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. "మాకు ఖాతా లేకపోయినా, సేవా వ్యవస్థలో లోపాలపై స్పందించకపోవడం సరైంది కాదు" అంటూ పలువురు మండిపడ్డారు.

స్థానిక వ్యాపారులు, పెన్షనర్లు, రైతులు ఇలా రోజువారీగా బ్యాంకు సేవల కోసం వచ్చే వందలాది మంది ఈ పరిస్థితుల వలన ఇబ్బందులు పడుతున్నారు. "ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన బ్యాంకు, తాళాలు వేసి ప్రజలను బయట నిలబెడితే, ఆర్థిక వ్యవస్థపై ప్రజల నమ్మకం తగ్గిపోతుంది" అంటూ కొందరు వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, భోజన విరామం పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు కఠినతరం చేయాలని మాచర్ల ప్రజలు కోరుతున్నారు.

# మంచినీటి సరఫరాలో అలసత్వం ప్రదర్శించవద్దు



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక ఐతానగర్‌లోని రక్షిత మంచినీటి కేంద్రాన్ని మున్సిపల్ కమీషనర్ అప్పల నాయుడు పరిశీలించారు. గురువారం నిర్వహించిన వార్డు పర్యటనలో భాగంగా రక్షిత మంచినీటి శుద్ధి విధానాన్ని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణ పరిధిలో మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరాలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ల్యాబ్ లోని నీటి నమూనా, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రజారోగ్య అధికారి మొవ్వ ఏసు బాబు, డిఈఈ కె శ్రీనివాసులు, ఏఈ ఇన్చార్జి షేక్ జానీభాష ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, పాఠశాల వాతవరణం బాగున్నదని విద్యార్థులు బాగా చదువుకోవాలని ఎమ్ ఈ వో కెనడీ అన్నారు. బుధవారం మధ్యాహ్నం పెదనందిపాడు మండల పరిధిలోని నాగులపాడు ఎస్టీ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్థానిక ప్రజా ప్రతినిధుల పేర్లు, ముఖ్యమంత్రి, మంత్రులు, గవర్నర్, రాష్ట్రపతి, ఉపరాష్ట్ర పతి, ప్రధానమంత్రి పేర్లు కూడా వారు గుర్తుంచుకునే విదంగా వారికి నేర్పాలని సూచించారు. పలు రికార్డు లను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అయన వెంట హెచ్ ఎమ్ జి ఉమా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఉపాధి శ్రామికులకు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలి : ఎంపీడీఓ దుర్గి

**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని మొత్తం 15 గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 21,047 మంది ఉపాధి శ్రామికులు ఉండగా, ఇప్పటివరకు 6,094 మంది మాత్రమే ఈ – కేవైసీ పూర్తి చేసినట్లు సమాచారం. మిగతా శ్రామికులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఎంపీడీఓ హెచ్చరించారు. లేనిపక్షంలో, ఈకేవైసీ పూర్తి చేయని జాబు కార్డు దారులు ఉపాధి హామీ పనులకు అర్హత కోల్పోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. గ్రామాల్లోని మెట్లు క్షేత్ర సహాయకులు జాబు కార్డు కలిగిన ప్రతి ఉపాధి శ్రామికుడిని రెండు రోజుల లోగా ఈ – కేవైసీ పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ దుర్గి మల్లికార్జున వివరాలు వెల్లడించారు.

# పశువులకు గాలికొంటు టీకాలు తప్పనిసరి. డాక్టర్ వెంకటేశ్వరరావు



**మాచవరం , మేజర్ న్యూస్ :**
పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించారని మాచవరం పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు మాచవరం పశు వైద్యశాలలో ట్రిబుల్ ఎస్ లింగ ఆధారిత ఎద ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు గతంలో ఈ ఇంజక్షన్ 500 రూపాయలు ఉండేదని ప్రభుత్వం సబ్సిడీ కింద 300 అందజేస్తున్నామన్నారు లింక ఆధారిత ఎద ఇంజక్షన్లు ఇవ్వడం వల్ల 90% పడ్డ దూడలు జన్మిస్తాయన్నారు అలాగే గర్భ నిర్ధారణ పరీక్షలు చేయించుకునేందుకు పశు వైద్యశాలకు రావాలని లింగా ఆధారిత ఇంజక్షన్ కొరకు హాస్పటల్కు రానివారికి నేరుగా ఇంటికే వచ్చి ఈ ఇంజక్షన్ ను పశువులకు అందజేస్తామన్నారు అలాగే పశువైద్యాధికారిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పశువుల యజమానులు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే పశు వైద్యశాలకు తీసుకువచ్చి పరీక్షలు నిర్వహించవచ్చు అన్నారు.

# హార్వెస్ట్ ఇండియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**– ఘనంగా డాక్టర్ డేవిడ్ యశ్వంత్ జన్మదిన వేడుకలు**





**తెనాలి, మేజర్ న్యూస్ :** హార్వెస్ట్ ఇండియా సంస్థ అధినేత కత్తెర సురేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెని క్రిస్టినా దంపతుల తనయుడు డాక్టర్ డేవిడ్ యస్వంత్ జన్మదినం సందర్భంగా బుధవారం కాటూరి మెడికల్ ఆధ్వర్యంలో తెనాలిలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పట్టణంలోని ప్యాడిసన్ పేట పొట్టిశ్రీరాములు కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. కాటూరి వైద్యశాల నుంచి వచ్చిన వైద్య బృందం ఉచితంగా కంటి పరీక్షలు, గుండెకు సంబంధిత, నరములు, ఎముకలు, యూరాలజీ సంబంధిత రోగులకు పరీక్షలు నిర్వహించిన్ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఎక్స్ రే స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తెర దంపతులు వైద్య శిబిరాన్ని సందర్శించారు. అందుతున్న వైద్య సేవలు, పరీక్షలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా వైద్యం అందించడం ఆనందంగా ఉందని అన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన జన్మదిన వేడుకల్లో కె ఎస్ కె యూత్ ఏర్పాటుచేసిన భారీ కేక్ కత్తిరించారు. హార్వెస్ట్ ఇండియా సంస్థ సేవలు నిరుపేదలకు అండగా నిలుస్తాయని మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు సుద్ధపల్లి నాగరాజు అన్నారు. సంస్థ నీడలో అనేకమంది పేద విద్యార్థుల ఉన్నత విద్య అభ్యసించి మంచి ఉద్యోగాలు పొందారన్నారు. సంస్థ స్థాపించిన విద్యాలయాల ద్వారా అనేక మంది జీవనోపాధి పొందుతున్నారన్నారు. తన తల్లితండ్రుల బాటలో డాక్టర్ డేవిడ్ యశ్వంత్ నడుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఏమ్మార్పీఎస్ నాయకులు కొండమూది బోస్, మాల మహానాడు అధ్యక్షులు జ్యోతుల బాబి, పరంజ్యోతి, ఆనె రవీంద్ర, రావూరి సతీష్, గండి కోటి, ఆంజనేయులు, కోట్ల దిలీప్, రాజేష్, పులి, శౌరి, భాస్కర్, రవి, వర, ఆశీర్వాదం, బుల్లా రాకేష్ తదితరులు పాల్గున్నారు.

# చెన్నాయ పాలెంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**– గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలో వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు మండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవం జరిగింది**

**– ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ బొగ్గవరపు అంజయ్య హాజరైనారు**

**– అనంతరం వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు**



**మాచవరం, మేజర్ న్యూస్ :** ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘ అధ్యక్షుడు మండ్ల వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని, ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని సంకలనం చేసిన మహనీయులు వాల్మీకి మహర్షి, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణ మధుర కావ్యాన్ని యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సమాజానికి అందించారన్నారు. మొదటి సారిగా సంస్కృతంలో శ్లోకాలను రచించినందున వాల్మీకి మహర్షికి ఆది కవిగా, రామాయణానికి ఆది కావ్యంగా పేరు వచ్చిందన్నారు. రామాయణ మహాగ్రంథం ద్వారా మానవ కుటుంబ సంబంధాలను సమాజానికి తెలియజేశారని పేర్కొన్నారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని, రామాయణం స్ఫూర్తితో కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకొని ధర్మబద్ధంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యం. పెద్ద వెంకటేశ్వర్లు, బండ్ల సత్యం,చిలక కోటేశ్వరరావు,బచ్చలపురి రవి, బాణావతి గోవింద నాయక్, బాణావతి కోటేశ్వర నాయక్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 10, 11 తేదీల్లో జీఎస్టీ ఎగ్జిబిషన్ కం సేల్

**– తగ్గించిన రేట్లతో పాటు దీపావళి ఆఫర్లతో అతి తక్కువ ధరలకు విక్రయాలు**




**గుంటూరు, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ లో భాగంగా 10, 11 తేదీల్లో జీఎస్టీ ఎగ్జిబిషన్ కం సేల్ ను ఏర్పాటు చేశామని జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ ఇ. శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎగ్జిబిషన్ ను శుక్రవారం, శనివారం రెండు రోజులు గుంటూరు ఏ.సి కాలేజీ అసెంబ్లీ హాల్ లో ఏర్పాటు చేశామన్నారు. రెండు రోజులు ఉదయం 10 నుండి సాయంత్రం 7 గంటల వరకు ఉంటుందని చెప్పారు. తగ్గిన జీఎస్టీ రేట్లను అనుసరించి ఎగ్జిబిషన్ కం సేల్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ ఎగ్జిబిషన్లో చిన్న పిల్లలు చదువు కొనుటకు పుస్తకాలు, నోట్ బుక్స్, గ్రాఫ్ లు, పెన్సిల్స్, రబ్బర్లు, పెన్స్, గృహ ఉపకరణాలు, టీవీలు, ఏసీలు, ఫ్రిజ్ లు, సెల్ ఫోన్స్, స్కూటర్స్, మోటార్ సైకిల్స్, కార్లు, ఇతర వాహనాలు తగ్గించిన రేట్లతో పాటు దీపావళి ఆఫర్లతో అతి తక్కువ ధరలకు విక్రయించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు అందరూ ఈ ఎగ్జిబిషన్లో పాల్గొని సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# శ్రీరాంపురం తండా పాఠశాలను సందర్శించిన జెసి సూరజ్



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండలంలోని శ్రీరాంపురం తండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలను తహశీల్దార్ వెల్దుర్తి మండల ఆర్డీఓ గురజాలతో కలిసి తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ సూరజ్.

# నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేసిన కలెక్టర్

**– జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పరిశీలన**






**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం తనిఖీ చేశారు. కాకుమానుగూడ ప్రాంతం, బి.ఆర్.స్టేడియం, పి.వి.కె.నాయుడు పెద మార్కెట్, అంబేద్కర్ భవన్ మరియు స్టడీ సెంటర్, కృష్ణా నగర్ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద ఆడిటోరియం, గోరంట్లలో నీటి పథకం, మానస సరోవరం, జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, నల్లపాడు చెరువు, ఐ.టి.సి రోడ్ లలో పలు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచనలు చేస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలన్నారు. మానస సరోవరం, నల్లపాడు చెరువు అత్యుత్తమ పర్యాటక ప్రదేశాలుగా విరాజిల్లే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నగరంలో చేపడుతున్న కార్యక్రమాలను గుంటూరు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, పర్యవేక్షక ఇంజినీర్ సుందరరామి రెడ్డి వివరించారు. మానస సరోవరం డి.పి.ఆర్ తయారీకి ఏపీటోక్కు ఇవ్వడం జరిగిందని చెప్పారు. పి.వి.కె.నాయుడు పెద మార్కెట్, నగరపాలక సంస్థ కార్యాలయం వీటన్నిటిని ఆధునీకరించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఆంధ్రా ప్రెసిడెంట్ మరియు బిజినెస్ హెడ్ ఎం.వి.చారి ప్లాంట్ కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఉత్తమ పనితీరుతో ప్లాంట్ నడుస్తుందన్నారు. ప్లాంట్ కార్యకలాపాకు జరుగుతున్న అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ కు చూపించి వాటి పనితీరును వివరించారు. బి.ఆర్ స్టేడియం లో విద్యుత్తు దీపాల ఏర్పాటు, కాలువల ఏర్పాటు అవసరం ఉందని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నర్సింహారెడ్డి చెప్పారు. స్టేడియంలోకి వర్షపు నీరు ప్రవేశించడం వలన బురదమయంగా తయారవుతుందని తద్వారా ప్రజలు మార్నింగ్ వాక్కు చేయదానికి అవకాశం ఉండటం లేదని చెప్పారు. నల్లపాడు చెరువు వద్ద కొత్తగా లేఅవుట్ వేయడం వలన వర్షాలు ఎక్కువ కురిసినప్పుడు రహదారి పూర్తిగా మునిగిపోవడం జరుగుతుందని, రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ప్రజలు వివరించారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, గుంటూరు నగర పాలక సంస్థ సిటీ ప్లానర్ రాంబాబు, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, తహసిల్దార్ వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తొలగింపు







**గుంటూరు, మేజర్ న్యూస్ :** చిలువూరు – కంతంరాజు కొండూరు గ్రామాల మధ్య మహంకాళి అమ్మవారు దేవాలయం సమీపంలో చెత్తను తొలగించడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయికుమార్ తెలిపారు. "డంపింగ్ యార్డులా చిలువూరు – కె.ఆర్.కొండూరు రోడ్డు" శీర్షికన ఒక దిన పత్రికలో మంగళవారం ప్రచురితమైన వార్తపై వెంటనే స్పందించి చిలువూరు మరియు కంతంరాజు కొండూరు గ్రామ పంచాయతీల సిబ్బంది మంగళవారమే చెత్త తొలగించారని వివరించారు. చిలువూరు మరియు కంతంరాజు కొండూరు గ్రామాల రహదారిలో శ్రీ మహంకాళి అమ్మవారు దేవాలయం ఉందని, దేవాలయానికి ముఖ్యంగా ఆదివారం రోజున ఎక్కువ మంది భక్తులు రావడం జరుగుతుందన్నారు. భక్తులు మొక్కులు సమర్పించుకుని గుడి ప్రాంగణం, చుట్టుపక్కల గల తోటలలో విందు భోజనములు చేయడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఎక్కువ మొత్తంలో చెత్త వస్తుందన్నారు. చిలువూరు మరియు కంతంరాజు కొండూరు గ్రామ పంచాయతీ సిబ్బంది శుభ్రపరచుట జరుగుతోందని, గత వారం తరచుగా వర్షాలు కురిసిన కారణంగా చెత్తను తొలగించుటలో కొంత జాప్యం జరిగినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

# పొన్నూరు సి.హెచ్.సి కి అంబులెన్స్ వచ్చింది



**గుంటూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు సి. హెచ్.సికి అంబులెన్స్ వచ్చింది. పొన్నూరు సామాజిక ఆరోగ్యకేంద్రం (సిహెచ్సి) లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆసుపత్రికి అంబులెన్స్ అవసరం ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడారు. ఈ మేరకు బుధవారం నాటికి ఆసుపత్రికి అంబులెన్స్ చేరింది. తన పర్యటనలో పారిశుధ్యం, మెరుగైన వైద్య సేవలు అందించుటకు చర్యలు చేపడతామన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో ముఖాముఖి మాట్లాడి అందుతున్న సేవలు పై ఆరా తీశారు. ఆసుపత్రిలో మందులు సరఫరా తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవసరమగు అన్ని మందులు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. ఆసుపత్రికి వస్తున్న వ్యక్తులలో పరిశుభ్రత అంశాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారుఆసుపత్రి పర్యవేక్షకులు ఆసుపత్రి లో అందిస్తున్న సేవలను వివరించారు.

# బొల్లాపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా





**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా బొల్లాపల్లి మండలంలో విస్తృత పర్యటన చేపట్టారు. ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన కొబ్బరి తోట, ఫారం పాండ్లు వంటి పనులను పరిశీలించారు. రైతులు తోటలో అపరాలు, కూరగాయలు వంటి అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందాలన్నారు. ఫారం పాండ్ వద్ద కొబ్బరి మొక్కను నాటి, ఉపాధి కూలీల పనులలో పాలు పంచుకున్నారు. స్థానికంగా ఉన్న మైక్రో ఇరిగేషన్ ట్యాంకును అభివృద్ధి చేసి మరో 1000 ఎకరాలు అదనంగా సాగులోకి తీసుకురావాలన్నారు. సచివాలయం వద్ద ఇంకుడుగుంత, వర్మీ కంపోస్ట్ తయారీని పరిశీలించారు. గ్రామ సభ నిర్వహించి అర్జీలు స్వీకరించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది గ్రామంలోని సమస్యలపై అవగాహన కలిగి ఉండటమే గాక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బొల్లాపల్లి మండలంలో ఉద్యాన పంటలకు ఉన్న అవకాశాలను అందించుకోవాలన్నారు.

# వైసీపీ కుట్ర రాజకీయాలకు తెరలేపింది

**– జగన్ రెడ్డి దళిత వ్యతిరేకి.!**

**– టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల దాసు ఘాటు విమర్శ**



**దుర్గి, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటనపై టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల దాసు తీవ్రంగా స్పందించారు. ఈ దారుణ ఘటన వెనుక తాడేపల్లి ప్యాలెస్ పెద్దల దిశానిర్దేశం ఉందని ఆయన ఆరోపించారు. "వైసీపీ నేతలు స్వయంగా దళితుల భావజాలానికి విరుద్ధంగా పనిచేస్తున్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దళిత సమాజంపై ప్రత్యక్ష దాడి," అని ఆయన మండిపడ్డారు. మేకల దాసు మాట్లాడుతూ., "సీసీ కెమెరా ఫుటేజీలు, ఫోన్ లొకేషన్లు, కాల్ లిస్టుల ఆధారంగా వైసీపీ నేతలు ఈ ఘటనలో పాల్గొన్నట్టు స్పష్టంగా బయటపడింది. అయినా జగన్ రెడ్డి మాత్రం నోరు మూసుకుని మౌనంగా ఉండటం దేనికి సంకేతం? ఆయనే ఈ కుట్రల వెనుక ఉన్నాడు," అని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి పాలనలో దళితులు ఎప్పుడూ భయభ్రాంతుల్లోనే ఉన్నారని మేకల దాసు తెలిపారు. "ఐదేళ్ల వైసీపీ పాలనలో 56 వేల దళితులపై దాడులు, 192 దళితుల హత్యలు జరిగినట్టు రాజ్యసభలో కేంద్రం వెల్లడించింది. అయినా జగన్ ఒక్క చర్య కూడా తీసుకోలేదు. ఇది దళిత వ్యతిరేక పాలనకు నిదర్శనం," అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. డా. సుధాకర్ హత్య, డ్రైవర్ సుబ్రహ్మణ్య హత్య, దళిత సింగయ్యను కారు తొక్కించి చంపిన ఘటనలు వైసీపీ పాలనలో చోటుచేసుకున్నా జగన్ నేతలపై చర్యలు తీసుకోకపోవడం దళితుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శమని మేకల దాసు ఆగ్రహం వ్యక్తం చేశారు.

"రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడైన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం జగన్ రెడ్డి పాలనలోని దళిత వ్యతిరేక స్వభావాన్ని మరోసారి బయట పెట్టింది. దళితుల భావాలను దెబ్బతీసి రాజకీయ లబ్ధి పొందాలన్న వైసీపీ కుట్రను ప్రజలు గుర్తించాలి," అని ఆయన పిలుపునిచ్చారు.

"కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతి భద్రతలు స్థిరపడ్డాయి. కానీ ఇప్పుడు జగన్ రెడ్డి అశాంతి సృష్టించేందుకు కుట్రలకు తెరలేపు తున్నాడు. ప్రజలు, దళిత సంఘాలు వైసీపీ చేస్తున్న కుట్ర రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి," అని మేకల దాసు హితవు పలికారు. "దళితుల గౌరవం కోసం, అంబేద్కర్ భావజాల పరిరక్షణ కోసం వైసీపీని, జగన్ రెడ్డిని రాష్ట్రం నుంచి రాజకీయంగా బహిష్కరించే సమయం వచ్చింది," అని ఆయన గట్టిగా హెచ్చరించారు.

# సర్టిఫికెట్‌లు ఇవ్వకుండా భాష్యం ఉద్యోగుల వేధింపులు

**గుంటూరు, సూర్య న్యూస్ :** చంద్రమౌళి నగర్‌లోని భాష్యం విశ్వకర్మ జూనియర్ కాలేజీ యాజమాన్యం ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థినికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తోంది. భాష్యం విద్యాసంస్థ డీన్ సత్యప్రసాద్, మరో ఉద్యో కుమార్ సంబంధిత విద్యార్థి తల్లిదండ్రుల వద్ద కొంత డబ్బులు తీసుకుని ఇంతవరకూ విద్యాసంస్థలకు చెల్లించలేదు. ఆ విద్యార్థి ప్రస్తుతం బిటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇంజనీరింగ్ కాలేజీ వారు సర్టిఫికెట్ల కోసం రోజూ విద్యార్థిని అడుగుతున్నారు. ఈ విషయం భాష్యం కాలేజీ డీన్‌కు, ఉద్యోగికి చెప్పినా తాత్సారం చేస్తున్నారు. దీంతో ఆ విద్యార్థి, తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. విద్యార్థి సర్టిఫికెట్లు లేనిదే కాలేజీకి వెళ్లనని, దీంతో తన చదవుకు తీవ్ర ఆటంకం కలుగుతోందని బాధపడుతోంది. ఈ విషయం డీన్‌కు, ఉద్యోగికి చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు.

భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ గారు, సంబంధిత విద్యాశాఖాధికారులు ఈ విషయంపై ఎంక్వయిరీ వేసి వెంటనే సర్టిఫికెట్లు ఇప్పించవలసినదిగా విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలాంటి నీచ ఉద్యోగుల వల్ల కనీసం ఆడపిల్లలు చదువకోలేకపోతున్నారు.

# నేడు రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జీఎస్టీపై అవగాహన సదస్సు



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జీఎస్టీ పై అవగాహన సదస్సు గురువారం నిర్వహించనున్నట్లు టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణ చంద్ తెలిపారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీ అవగాహన సదస్సుకు వాణిజ్య, వ్యాపార, ప్రజా సంఘాలు తప్పక పాల్గొనాలని పిలుపునిచ్చారు. టీడీపీ వాణిజ్య విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు హరి కిషోర్ మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం జరుగు అవగాహన సదస్సుకు శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జీఎస్టీ పై అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కేటవరం గిరి, మందరపు శ్రావణ్, శ్రీను, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ పట్టణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటానంటున్న వినుకొండ పట్టణ సిఐ ప్రభాకర్

**మేజర్ న్యూస్ వినుకొండ :** పట్టణ సీఐ గా ప్రభాకర్ బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు... ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వినుకొండ పట్టణంలో అసంగీక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని ఈ సందర్భంగా అయన హెచ్చరించారు. అందులో భాగంగా బుధవారం ఉదయం పోలిస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు... ఈ సంధర్భంగా స్టేషన్ సిబ్బంది సీఐ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు.




జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307


# బొల్లాపల్లిలో సమస్యలు పరిష్కరించండి

**– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** మండలంలో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం బొల్లాపల్లి మండల పర్యటనలో జిల్లా కలెక్టర్ ప్రజలతో ముఖాముఖి నిర్వహించి అర్జీలను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల మేరకు సంబంధిత అధికారులతో బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మండలంలో తాగునీటి సమస్య, విద్యుత్ అంతరాయం, గుమ్మనంపాడు అగ్రహారం భూములు అంశం, ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష చేశారు. మండలంలో వేసవిలో నీటి సమస్య అధిగ మించేందుకు భూగర్భం జల శాఖ, డ్వామా, గ్రామీణ నీటి సరఫరా, మైనర్ ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయం చేసుకుని ప్రణా ళిక రూపొందించాలన్నారు. వర్షపు నీటితో అన్ని



చెరువులు నిండేలా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పద్ధతులు అవలంబించాలన్నారు. మండలంలో విద్యుత్ కోతల సమస్యలు పరిష్కరించా లన్నారు. గుమ్మనంపాడు అగ్రహారం భూముల విషయంలో రెవెన్యూ మరియు సర్వే అధికారులు సర్వే పూర్తి చేయాలన్నారు. మండ లంలోని వీఆర్వోలు సమస్యలు పరిష్కరించాలి కానీ సృష్టించకూడదని హితవు చెప్పారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన నిధులు, ప్రభుత్వం నుంచి అనుమతులపై నివేదిక సమర్పించాలన్నారు. జిల్లాలో తాను పర్యటించిన రెండవ మండలం బొల్లాపల్లి అని, వారం రోజుల్లో ఈ అంశాలపై తిరిగి సమీక్ష నిర్వహిస్తా తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ డ్వామా సిద్ధలింగమూర్తి, ఆర్డీవో రమణా కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం తీరును ప్రశంసించిన బ్రెజిల బృందం

**– ముగిసిన బ్రెజిల్ బృందం పర్యటన**







**గుంటూరు మేజర్ న్యూస్ :**
రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ ద్వారా " ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం" పేరుతో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచుకునేందుకు వారం రోజుల పాటు పర్యటించిన బ్రెజిల్, శ్రీలంక, యుఏఈ దేశాలకు చెందిన ప్రతినిధి బృందం ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను ప్రశంసించారు. చివరి రోజు బుధవారం(8వ తేదీ) గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నూతక్కి గ్రామం, కొల్లిపర మండలం అత్తోట గ్రామాల్లో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజ కుమారి ఆధ్వర్యంలో ప్రకృతివ్యవసాయక్షేత్రాలను సందర్శించారు. బృందం తొలుత నూతక్కి గ్రామం లో రైతు కల్లం శ్రీనివాస రెడ్డి పసుపు మరియు అరటి పంటల ఎ–గ్రేడ్ మోడల్ ను బ్రెజిల్ బృందం సం దర్శిం చింది. రైతు అను సరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తమకు విలువైన పరిజ్ఞానం లభించిందని బృందం తెలిపింది తక్కువ పెట్టుబడి, శ్రమతో అధిక దిగుబడి సాధించే తత్వాన్ని బృందం మెచ్చు కుంది. బృందం రసాయన వ్యవసాయం (సి ఎఫ్) మరియు ప్రకృతి వ్యవసాయం (ఎన్ ఎఫ్) పద్దతులలో సాగు చేసిన పసుపు పంటలను రెండిటిని పోల్చి పరిశీలించింది. ప్రకృతి వ్యవసాయం క్షేత్రం జీవంతో నిండినట్లు కనిపించగా, రసాయన క్షేత్రాలలో పంట ఆరోగ్యకరంగా లేనట్లు గమనించారు. తరువాత బృందం కొల్లిపర మండలంలోని అత్తోట గ్రామానికి వెళ్లి ఎన్. రోశయ్య సాగుచేస్తున్న అయిదు అంచెల ప్రకృతి వ్యవసాయ మోడల్ ను సందర్శిం చింది. ఈ క్షేత్రం లో వరి పంట బ్లాక్ లో ద్రవ జీవామృతం ఉపయోగించిన విధానం తెలుసుకున్నారు. రైతు సాధికార సంస్థ ఛీఫ్ టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ అధికారి శ్రీ లక్ష్మ నాయక్ రైతులు సాగుచేసిన మోడల్స్ గురుంచి వివరించారు. చివరిగా భూమి భారతి శిక్షణా కేంద్రం లో నేర్చుకున్న ఘన జీవామృతాన్నిబృందం సభ్యు లు స్వయం గా తయారు చేశారు. ఆర్ వై ఎస్ ఎస్ సీనియర్ అధికారిణి వాణిశ్రీ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణతే ఉపాధ్యాయుల విజయం

**– డీఎస్సీ 2025 అభ్యర్థుల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



**వినుకొండ మేజర్ న్యూస్ :**
తమ విద్యార్థుల ఉత్తీర్ణతే ఉపాధ్యాయుల విజయానికి కొలమానమని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. వినుకొండ మండలంలోని వివేకానంద డీఎడ్ కాలేజ్ లో మెగా డీఎస్సీ – 2025 లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు నిర్వహించిన 8 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై నూతన ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లల నేపథ్యాన్ని గుర్తించి పాఠాలు బోధించాల్సిన అవసరం ఉంటుందన్నారు. పేదల పిల్లలు ఇంటి పనుల్లో తల్లిదండ్రులకు సాయం చేస్తూ చదువుకునే పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో పిల్లలకు తేడాలుంటాయన్నారు. విద్యార్థులను ప్రతిభ ఆధారంగా తరగతులుగా విభజించి వివిధ రకాల బోధనా పద్ధతులను అవలంబించడం ద్వారా అందరినీ ఉత్తీర్ణులను చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు బోధనేతర విధులు తగ్గించడం జరిగిందని, ఈ సౌలభ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో డి.వో.ఓ చంద్రకళ, ఆ.ర్డి.ఓ రమణా కాంత్ రెడ్డి,ఎం. ఈ.ఓ సయ్యద్ జఫ్రుల్లా, 182 మంది నూతన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



